క్లుప్తంగా

కుటీర పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు



దేవరుప్పుల : తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బండకొత్తపల్లి రూట్‌లో ఉప్పల రేణుక, నాగయ్య అండ్ సన్స్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీమల్లికార్జున రైస్ మిల్లును మంత్రి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, రేషన్ డీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుగ్గింపుడి కిరణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కూతాటీ నర్సింహ్ములు, మైదం జోగేశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అర్చక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్

పాలకుర్తి టౌన్: రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం పాలకుర్తి శ్రీసోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అర్చకుడు, తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్‌శర్మ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అందజేసి మంత్రిని ఆశీర్వదించారు. ఆయన వెంట అర్చకుడు రేణికుంట శివకుమార్ ఉన్నారు.

నేడు సదస్సు

జనగామ: పట్టణంలోని జూబ్లీ గార్డెన్‌లో నేడు (సోమవారం) రెడ్డి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన సదస్సు నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి రెడ్డి బంధువులందరూ హాజరు కావాలని పేర్కొన్నారు.

చేయూత



జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన దామెర రాజుకుమార్‌కు చెందిన గుడిసె ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది. దీంతో నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉపాధి కూలీలు ముందుకొచ్చారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మారపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు పోగు చేసిన రూ.17 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.

ఎమ్మెల్యే రాజయ్య వేధింపులు సరికాదు



ధర్మసాగర్ : మండలంలోని జానకీపురం సర్పంచ్ కురుసపల్లి నవ్యను ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య లైంగికంగా వేధించడం సరికాదని వైఎస్సార్‌టీపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మారం కొటిల్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు గౌరబోయిన సమ్మయ్య, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంగాల ఈర్మియా విమర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని జానకీపురం గ్రామంలో సర్పంచ్ నవ్యను పార్టీ శ్రేణులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ తరఫున నవ్యకు మద్దతుగా నిలబడుతామని ప్రకటించారు. తనకు జరిగిన అవమానాన్ని నవ్య ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊరడి శ్రీనివాస్, ఐటీ వింగ్ అధ్యక్షుడు ప్రశాంత్, రఘు, మోహన్, రాజు, కొట్టె అనిల్, అనిల్, రాజు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చిల్పూరు: అనుమతి లేకుండా నష్కల్ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం చిన్నపెండ్యాలకు చెందిన చిలుక రాకేష్ (డ్రైవర్) వాగు నుంచి ఇసుకను తీసుకొస్తుండగా ఏఎస్సై జయకుమార్ ఆపి అనుమతి పత్రాలను చూపించాలని కోరగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవరుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కేసు నమోదు

అనుమతి లేకుండా ఆదివారం ధర్నా చేసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు భూక్య రమేష్‌నాయక్, మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, ఇల్లందుల సుదర్శన్, గడ్డమీది వెంకటస్వామి, ఇల్లందుల హరిబాబు ఉన్నారు.

కలేనా.. ?

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌పై సందిగ్ధత

- రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌లో ఆగని గోల్కొండ, తెలంగాణ రైళ్లు



రఘునాథపల్లి రైల్వేస్టేషన్

రఘునాథపల్లి: రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌పై పాలకుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. పలు మండలాలు, ఎన్నో గ్రామాలకు కేంద్ర బిందువైన రైల్వే స్టేషన్‌లో గోల్కొండ, తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలవడం లేదు. ఈ రైల్వేస్టేషన్‌లో గోల్కొండ, తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు హాల్టింగ్ అయ్యేలా కృషి చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ప్రస్తుత ఎంపీ పసునూరి దయాకర్‌లు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కలగానే మిగిలిపోతుంది. ఇక్కడ కాకతీయ, పుష్‌పుల్ ప్యాసింజర్ రైళ్లతో పాటు భాగ్యనగర్, కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్లు మాత్రమే నిలుపుదల చేస్తుండటంతో దూర ప్రాంతాలకు వెళ్లే వారు జనగామ, కాజీపేట, వరంగల్‌కు వెళ్లి రైళ్లు ఎక్కాల్సి వస్తుంది. ఇదే డిమాండ్‌పై పలు మార్లు రైల్వే ఉన్నతాధికారులు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన వినతులు బుట్ట దాఖలవుతున్నాయి. గోల్కొండ, తెలంగాణ రైళ్లు నిలిపితే ఎంతో సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలతో ప్రయాణికుల అవస్థలు

రైల్వే స్టేషన్‌లో ప్రయాణిలకు అనేక సమస్యలు వేదిస్తున్నాయి. మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. తాగు నీరు, బెంచీలు సరిగా లేవు. స్టేషన్‌లో రైల్వే పోలీసుల జాడ లేక పోవడం వల్ల కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైల్వేస్టేషన్‌లో గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తుండటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

ఒకే వైపు టికెట్ కౌంటర్

రైల్వేస్టేషన్‌లో అవతలి వైపు మాత్రమే టికెట్ కౌంటర్ ఉంది. రెండో ప్లాట్‌ఫాం వైపు నుంచి ప్రయాణికులు ఎక్కువగా వస్తుంటారు. ఈ ప్లాట్‌ఫాంపై టికెట్ కౌంటర్ లేక పోవడంతో అవతలి వైపు వెళ్లి టికెట్లు తెచ్చుకునేందుకు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు, రైల్వే ఉన్నతాధికారులు స్పందించి రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు, గోల్కొండ, తెలంగాణఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేలా తగు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

ఎంపీ చొరవ చూపాలి..



“ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచేందుకు వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి. బస్సు ప్రయాణం కన్నా రైలు ప్రయాణం చౌకగా ఉంటుంది. ఎందరో విద్యార్థులు చదువు కోసం నిత్యం హైదరాబాద్ వెళ్తుంటారు. దూరం ప్రాంతాలకు వెళ్లి రైళ్లు ఎక్కే బాధ తప్పాలంటే గోల్కొండ, తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలి.

– గాదె మహేందర్‌రెడ్డి (రఘునాథపల్లి)

ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కోసం ఢిల్లీకి..



రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌లో తెలంగాణ, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచేలా కృషి చేస్తా. త్వరలో స్థానికులు, ఎంపీ పసునూరి దయాకర్‌తో కలిసి ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని కలుస్తాం. గతంలోనే రైల్వే జీఎంకు వినతి పత్రం కూడా అందజేశాం.

– పోకల శివకుమార్ సర్పంచ్, రఘునాథపల్లి

భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



అతిథులను మెమొంటోలు, శాలువాలతో సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ సతీష్‌రెడ్డి తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు ప్రణాళికయుతంగా కృషి చేయాలని ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఒయాసిస్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.సతీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఏసీపీ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, తరగతి గదిలోనే భవిష్యత్ సమాజం నిర్మాణం అవుతుందన్నారు. ఒయాసిస్ హైస్కూల్‌లో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం గత ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు జె.సౌమ్య, ఎం.శ్రీవిద్యలతో పాటు వివిధ రకాల టాలెంట్ టెస్టుల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు పి.శ్వేదన్‌రెడ్డి, పి.దివ్య, హాసిని, అక్షర, రక్షిత్, దేవి, మానస, దివాకర్, మహేష్‌లకు ప్రత్యేకంగా అభినందిస్తూ మెడల్స్, సర్టిఫికెట్లు అందించారు. ముందుగా విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారపాక రవి, సీఐ ఎ.రాఘవేందర్, ఎంఈఓ భగవాన్, ప్రిన్సిపాల్ పి.సతీష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కమలాకర్, భానుప్రకాష్, రవీందర్, శ్రీలత, స్రవంతి, రజిని, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకులకు గుణపాఠం తప్పదు



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: కేంద్రం, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులకు ప్రజలచే గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లపల్లిలో బీఆర్‌ఎస్ వార్డు సభ్యురాలు తీగల సమ్మక్కతోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత సాధన కోసం రాహుల్ భారత్ జోడో, రాష్ట్ర పురోగతి కోసం రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాకీర్‌హుస్సేన్, కాంగ్రెస్ అనుబంధ శాఖ మండల ప్రతినిధులు మేడ ఎల్లయ్య, షబ్బీర్, సజ్జన్, యూత్ మండల అధ్యక్షుడు యాకస్వామి, భాస్కర్, బట్ట యాదగిరి, ఉమేష్, మహేందర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జనగామ: పట్టణంలోని ఆంధ్ర భాషాభివర్ధిని (ఎయిడెడ్) ఉన్నత పాఠశాలకు చెందిన 1992–93 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఎస్ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు చిన్నా నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

- రోగులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



ఖాళీగా ఉన్న డాక్టర్ కుర్చీ



వేచి చూస్తున్న రోగులు

కొడకండ్ల: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని నమ్ముకొని వస్తే నిరీక్షణ తప్ప ఫలితం ఉండటం లేదని రోగులు వాపోతున్నారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర అనారోగ్య సమస్యలతో ఆదివారం ఉదయం రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా స్వీపర్ మాత్రమే అందుబాటులో ఉంది. 10.20 గంటల వరకు పలువురు రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం పడిగాపులు గాసినా డాక్టర్, సిబ్బంది ఎవరు కూడా రాలేదు. గంటల తరబడి వైద్యం కోసం నిరీక్షించినా ఎవరు రాకపోవడంతో రోగులు నిరాశతో వెళ్లిపోయారు. గత వారం రోజుల క్రితమే జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించగా ఇద్దరు సబ్‌సెంటర్ డాక్టర్లు, ముగ్గురు నాల్గో తరగతి సిబ్బంది మాత్రమే హాజవడంతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ విచారణ జరిపి గైర్హాజర్ అయిన వారిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకు ఫోన్‌లో సూచించారు. అయినా కూడా డాక్టర్లు, సిబ్బంది పనితీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే సిబ్బంది సమయ పాలన పాటించకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ చర్యలు తీసుకొని డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలందించేలా చర్యలు తీసుకొని వైద్య సేవలందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

దేవరుప్పుల : పెద్దమడూరులో నిరుపేదరాలైన సింగనబోయిన సోమనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి సామాజిక నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ రూ. 20 వేల ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాములు, పాలకేంద్రం చైర్మన్ సత్యనారాయణ, సంపత్, ఉపేందర్, సోమయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

తిమ్మంపేటలో..

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మల్లం సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నవశక్తి సహకార సంఘం అధ్యక్షుడు బెల్దే జక్కయ్య బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ. 2 వేల ఆర్థికసాయం అందజేశారు. సంఘం సభ్యులు మల్లం రాజమౌళి, కుంభోజి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల గ్రామానికి చెందిన చింతల హర్షవర్ధన్‌రెడ్డి మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా, ఎంపీపీ మేకల వరలక్ష్మీనరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బొల్లపల్లి కుమారస్వామి, మేడిపల్లి వెంకటేశ్వర్లు, రమేష్, నర్సిరెడ్డి తదితరులు ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలదండలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



అవగాహన కల్పిస్తున్న వెంకటనారాయణ

జఫర్‌గఢ్: మత్తు పదార్థాలకు బానిసై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్సై వెంకటనారాయణ అన్నారు. కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ అవరణలో అదివారం వివిధ గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండేలా చూడాలని అన్నారు. చదువుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏఎస్సై రాజమౌళి, కానిస్టేబుళ్లు సుదర్శన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి



పాలకుర్తి: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కొడకండ్లలో..



చిల్పూరు: దిష్టిబొమ్మతో రాస్తారోకో..

కొడకండ్ల: జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించి సంజయ్ చిత్రపటాలను దహనం చేశారు. జెడ్పీటీసీ సత్తమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మి, సర్పంచ్‌లు మధుసూదన్, శ్రీలేఖ, శ్రీలత, రాములు, రాగ్యానాయక్, సైదులు, నాయకులు అమరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఆసీఫ్, సత్యనారాయణ, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

చిల్పూరు: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం చిన్నపెండ్యాలలో బీఆర్‌ఎస్ నాయకులు దిష్టిబొమ్మతో రాస్తారోకో నిర్వహించి దహనం చేశారు. కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, నాయకులు ఇల్లందుల సుదర్శన్, లింగారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల్ని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు పాలకుర్తిలో దహనం చేశారు. రాజీవ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన నిరసన తెలిపారు. ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి ఎల్లయ్య, కాశీ, నాయకులు పాల్గొన్నారు

సంజయ్ అనుచిత వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నిరసన

దేవరుప్పుల: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జనగామ–సూర్యాపేట రహదారిపై బీఆర్‌ఎస్ శ్రేణులు దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ రమాదేవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, పల్ల సుందర్ రామిరెడ్డి, రవి, నర్సింహ్మారెడ్డి, సోమన్న,గడ్డం రాజు, ఎంపీటీసీ రేణుక కిష్టయ్య, సోమనర్సయ్య, సోమయ్య,యాదగిరి, నర్సింహులు, తిరుమలేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



పూజ చేస్తున్న తిరుపతిరెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లిలోని దుర్గామాత ఉత్సవాల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త ముక్కెర తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అందించారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

పాలకుర్తి టౌన్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పైసా రాజశేఖర్ అన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల4న జనగామ జిల్లాలో చిల్పూరు దేవస్థానం నుంచి ప్రారంభించిన పాదయాత్ర ఆదివారం సాయంత్రం పాలకుర్తి, విస్నూరు, చెన్నూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరిస్వామి, రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గకరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెస్పీ నియోజవర్గ ఇన్‌చార్జి ఎడవెల్లి సోమశేఖర్, జలగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

చిల్పూరు: హనుమకొండ హంటర్‌రోడ్డులో ఆదివారం సాయంత్రం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కవి సమ్మేళనం–ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట నివాసి, పల్లగుట్ట ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు మూల లక్ష్మి సన్మానం పొందారు. మహిళలు–సాధికారితపై చేసిన ఉపన్యాసంలో నిర్వాహకులు రావుల రాజేందర్ ఆమెను సన్మానించారు.

భూమి పూజ



బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఆదివారం నూతన ఆలయం వద్దకు గ్రామస్తులు జల కడువలతో వెళ్లి పూజలు చేపట్టారు. త్వరలోనే గ్రామంలో దుర్గామాత ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

కంఠమహేశ్వరస్వామికి జలాభిషేకం



నీళ్లబిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న గౌడ కులస్తులు

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లులో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అలయంలో ప్రతిష్ఠించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ, శ్రీ కంఠమహేశ్వరస్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం భక్తులు జలాభిషేకం చేశారు. తొలుత గౌడ కులస్తులు జల బిందెలతో ఊరేగింపు నిర్వహించారు. డప్పుచప్పుల్ల మధ్య వివిధ వీధుల గుండా సాగిన ఊరేగింపులో గౌడ కులస్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ చివర నూతన అలయంలో ప్రతిష్ఠించిన విగ్రహాలకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షుడు బైరు ఎల్లగౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేందర్‌గౌడ్, మూల యాకయ్య, కొమురయ్య, చంద్రమౌళి, గడ్డం రాజు, సమ్మయ్య, నాయిని నరేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.